# వదిలేస్తే వదిలిపోతుంది ..... 23-5-83

విశ్వపరివర్తకుడు, సర్వ ఆత్మలకి పరమప్రియమైన శివబాబా తన ఆదిరత్నాలైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన ఆది స్థాపనాకార్యంలో సహయోగులైన పిల్లలను చూస్తున్నారు. సహయోగి పిల్లల యొక్క భాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. స్థాపన యొక్క పదాన్ని చూస్తున్నారు. ఆదికాలం నుండి ఈ శ్రేష్ఠ బ్రాహ్మణుల సంస్కారం యొక్క హిస్టరీ (చరిత్ర) మరియు జాగ్రఫీ (భూగోళ శాస్త్రం) చూస్తున్నారు. ఏయే శ్రేష్ఠ ఆత్మలు ఏ సమయంలో ఏ స్థానంలో ఏ విధిపూర్వకంగా సహయోగి అయ్యారు అని. ఏమి చూసారు? మూడు రకాలయిన సహయోగి పిల్లలు చూసారు. 1. బాప్‌దాదా యొక్క అలౌకిక కర్తవ్యం చూసి బాప్‌దాదా యొక్క మోహినీమూర్తిని, ఆత్మిక ముఖాన్ని చూసి ఆలోచించే శ్రమ చేయకుండానే చూసారు మరియు చూసిన వెంటనే కల్పపూర్వం యొక్క సంస్కారం ప్రత్యక్షం అయ్యింది. సెకనులో మనస్సు నుండి వచ్చింది వీరు నా బాబాయే అని. మరియు బాబా కూడా సెకనులో స్వీకరించారు వీరు నా పిల్లలు అని. ఇలా శ్రమ లేకుండా సహజంగా బాబా యొక్క స్నేహంలో లీనం అయిపోయి సహయోగిగా అయ్యారు. ఏడురోజుల కోర్సు యొక్క శ్రమ కూడా లేదు. కానీ ఈశ్వరీయ స్నేహం యొక్క శక్తితో తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక జరిగింది. ఒకే మాటతో జీవన సాతీలు అయిపోయారు. పిల్లలు అన్నారు మీరే నావారు అని, తండ్రి కూడా అన్నారు - మీరే నావారు అని. శ్రమ లేదు. ఇలా సెకండులో వ్యాపారం చేసేవారు శ్రమ లేకుండా ప్రేమలో లీనం అయి ఉన్నారు. 2.నిమిత్తంగా అయిన శ్రేష్టాత్మల యొక్క త్యాగం మరియు తపస్సు మరియు సేవ యొక్క ఉదాహరణ చూసి వ్యాపారం చేసేవారు మొదటి నెంబరువారు బాబాని చూసారు. రెండవ నెంబర్‌వారు జ్ఞానగంగల యొక్క ఉదాహరణని చూసారు. బుద్ధి బలం ద్వారా సహజంగా బాబాని తెలుసుకున్నారు మరియు సహయోగిగా అయ్యారు. అయినా కానీ రెండవ నెంబర్‌వారు కూడా పిల్లల ద్వారా తండ్రి యొక్క సాకార సంబంధంలోకి వచ్చారు. నిరాకారుని కూడా సాకారంలో సర్వసంబంధాల ద్వారా పొందారు. అందువలన సాకారి రూపంలో సాకారం ద్వారా అన్ని అనుభవాలు చేసుకున్న కారణంగా సాకారి పాలన యొక్క సహాయం అనే కానుక లభించింది. ఈ భాగ్యం కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమందికి లభించింది. ఇటువంటి సహాయం యొక్క బహుమతి తీసుకునేవారు స్థాపనాకార్యంలో సేవాక్షేత్రంలో నిమిత్తమైన ఆది ఆత్మలు ఆహ్వానం ఇచ్చి పిలిపించారు. ఇలా చూస్తే ఇంకా నిమిత్తమైన పిల్లలున్నారు. కానీ విశేషంగా కొంతమందినే పిలిచారు. ఎందుకోసం పిలిచారో తెలుసా? మధ్యమధ్యలో పునాదిని పరిశీలిస్తారు. పునాది యొక్క ప్రభావం అందరిపై పడుతుంది. సేవాక్షేత్రంలో సేవకి నిమిత్త పునాది మీలాంటి రత్నాలు. మొదటి గ్రూపు యజ్ఞస్థాపనకి పునాదిగా అయ్యారు. సేవకి నిమిత్తంగా అయ్యారు. కానీ సేవ యొక్క ప్రత్యక్షతకి మొదటి ఫలం మీలాంటి గ్రూపు యొక్క సేవ ప్రత్యక్షత రూపంలో షోకేస్‌లో మొదటి అందమైన బొమ్మగా శ్రేష్టాత్మలైన మీరయ్యారు. మహాత్యం కలవారిగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారా? కొత్త ఆకుల యొక్క మెరుపు, కాంతి, ఉత్సాహ ఉల్లాసాల యొక్క విస్తారంలో ఆది శ్రేష్ఠ ఆత్మలు దాగలేదు. వెనుక వారిని ముందు పెడుతూ స్వయం ముందు నుండి వెనుక అయిపోలేదు. బాప్‌దాదా కూడా పిల్లలను తనకంటే కూడా


Created by Universal Document Converter

ముందు ఉంచుతున్నారు. ముందుంచి స్వయం వెనుక అయిపోవటం లేదు. కొంతమంది పిల్లలు తెలివిగా జవాబిస్తున్నారు మేము వెనుక వారికి అవకాశం ఇస్తున్నాము అని. అవకాశం అయితే ఇవ్వండి, మీరు కూడా అవకాశం ఉంచుకోండి. అంత బాధ్యత ఉన్నట్లుగా భావిస్తున్నారా? మనం ఎటువంటి పురుషార్థం యొక్క అడుగు వేస్తామో మనల్ని చూసి ఇతరులు కూడా అటువంటి ఉత్సాహ ఉల్లాసం యొక్క అడుగు వేస్తారు. ఈ స్మృతి సదా ఉంటుందా? కొత్త కొత్తవారు ఉన్నారు కానీ పాతవారి విలువ పాతవారిదే. పాత ఆకులతో ఎన్ని మందులు తయారవుతున్నాయో తెలుసు కదా! పాత వస్తువులకి ఎంత విలువ ఉంటుంది? పాత వస్తువులు విశేష స్మృతిచిహ్నంగా తయారవుతాయి. పాత వస్తువుల కోసం ఎన్ని ప్రదర్శినీలు తయారుచేస్తారు. అలాగే పాతవారి విలువ తెలుసుకుని ఆ విలువననుసరించి అడుగు వేస్తున్నారా? మిమ్మల్ని మీరు ఇంత అమూల్య రత్నంగా భావిస్తున్నారా? పునాది అయినవారు ఇంత బాధ్యత ఉన్నట్లు భావిస్తున్నారా? బాబా సమానంగా ఎగిరే పక్షులేనా? బ్రహ్మాబాబా యొక్క పాలనకి ఫలితం ఇస్తున్నారా? సాకార పాలన సాధారణ పాలన కాదు. ఈ అమూల్యపాలనకి ఫలితం అమూల్య రత్నంగా అవ్వాలి మరియు చేయాలి. విశేష పాలనకి ఫలితం జీవితం యొక్క ప్రతీ అడుగులో విశేషత నిండి ఉండాలి. అటువంటి ఫలితం ఇస్తున్నారా? మొత్తం కల్పంలో ఈ పాలన ఒకేసారి లభిస్తుంది మరియు దానికి అధికారులు విశేషాత్మలయిన మీరే. ఇలా మీ అధికారం యొక్క భాగ్యం తెలుసుకున్నారా? ఈరోజు అటువంటి భాగ్యవంతులైన పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. అర్థమయ్యిందా ఎందుకు పిలిచారో? ఫలితం అయితే చూస్తారు కదా!

ఈ గ్రూపు అంతా బ్రహ్మాబాబాని ప్రతీ అడుగులో అనుసరించేవారే కదా! ఎందుకంటే సాకార కళ్ళ ద్వారా చూసారు. కేవలం దివ్యనేత్రం ద్వారానే చూడలేదు. కళ్ళతో చూసిన విషయం అనుసరించటం సహజం కదా?

ఈవిధమైన సహజ పురుషార్థం యొక్క భాగ్యాధికారి ఆత్మలు ఎవరో అర్థమయ్యిందా? నేను ఎవరు అనేది తెలుసుకున్నారా? నేను ఎవరు అనేది మొదట పక్కా స్మృతి కదా? మరిచిపోవటం లేదు కదా? బాప్‌దాదా వతనంలో ఈ గ్రూపుని చూసి ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఏమి ఆత్మిక సంభాషణ జరిగిందో తెలుసా? ఎంత వరకూ ఈ భాగ్యం యొక్క విలువ తెలుసుకున్నారు మరియు ఎంత వరకూ ఈ భాగ్యం యొక్క స్మృతి స్వరూపులుగా అవుతున్నారు అని చూస్తున్నారు. స్మృతి స్వరూపం నుండి సమర్థ స్వరూపంగా అవుతారు. ఎంత వరకూ సమర్థ స్వరూపంగా అవుతున్నారు అని చూస్తున్నారు. స్మృతి మరియు విస్మృతి యొక్క మెట్లు ఎక్కుతూ దిగుతూ ఉన్నారా లేక సదా స్మృతి స్వరూపం ద్వారా ఎగిరే కళలోకి వెళ్తున్నారా? పాతవాళ్ళం కదా! అందువలన పాత విధి పూర్వకంగా నడవకూడదు. ఎగిరే కళకి బదులు ఇప్పటికీ ఎక్కుతూ దిగుతూ ఉన్నారు. పిల్లలందరి యొక్క విధి చూస్తున్నారు. బ్రహ్మాబాబా పిల్లలకి స్నేహంతో చెప్పారు - సదా ప్రతీ అడుగులో సహజంగా మరియు శ్రేష్ఠ ప్రాప్తి పొందడానికి ఆధారం, బాబా సమానంగా సదా జీవితంలో బ్రహ్మాబాబా యొక్క రక్షరేకు రూపంలో ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోండి - వదిలేస్తే వదిలిపోతాయి. తనువు యొక్క స్మృతిని మర్చిపోయి ఆత్మాభిమానిగా అవ్వటంలోనైనా, సంబంధీకుల యొక్క తగుల్పాటు నుండి నష్టోమోహులుగా అవ్వటంలో అయినా అనేక అలౌకిక సేవ యొక్క సఫలతాక్షేత్రంలో స్వభావ సంస్కారాల యొక్క సంప్రదింపుల్లో అయినా అన్ని విషయాలలో వదిలేస్తే

Created by Universal Document Converter

వదిలిపోతాయి. ఈ నాది అనే భావన చేతులతో కొమ్మలని పట్టుకునే కొమ్మల పక్షిగా తయారు చేస్తుంది. ఈ నాది అనే చేతులను వదిలేయండి. అప్పుడు ఎలా తయారవుతారు? ఎగిరేపక్షిగా అయిపోతారు. వదలకూడదు. కానీ ఇలా తయారవ్వాలి అని అలా ఉండకూడదు. ఓ ఆధారమూర్తి శ్రేష్ఠ ఆత్మలు తయారయిపోయాం అనే కార్యక్రమం జరుపుకోండి. ఆలోచిస్తున్నాము ప్లాన్ కూడా తయారు చేస్తున్నాము అని అనకూడదు. ఏ కార్యక్రమం చేసుకోవాలో ఆలోచించారా? ప్రతీ గ్రూపు ఏదో ఒక కార్యక్రమం చేసుకుంటారు కదా! కానీ మీరు ఏ కార్యక్రమం చేసుకుంటారు? కుమారీలు కూడా ధృఢ సంకల్పం యొక్క సమారోహం చేసుకున్నారు కదా? మీరు ఏ సమారోహం చేసుకుంటారు?

మీరు బ్రహ్మాబాబాని అనుసరించేటటువంటి, బ్రహ్మాబాబాకి తోడు అయిన పిల్లలు కదా! ఈశ్వరీయ పరివారం యొక్క వృద్ధి ఆత్మలు కదా? మీ అందరిపై బాప్‌దాదా మరియు పరివారం దృష్టి సదా ఉంటుంది వీరు మా యొక్క ఆది ఉదాహరణ స్వరూపులు అని. మొత్తం పరివారం కోసం బాబా యొక్క సర్వ ఆశల దీపాలు. అయితే ఏమి సమారోహం చేసుకుంటారు? బాబా సమానంగా అయిపోయాం, జీవన్ముక్తి ఆత్మలుగా అయిపోయాం, నష్టోమోహా స్మృతి స్వరూపులు నుండి సమర్థ స్వరూపులుగా అయిపోయాం. సంకల్పం చేయగానే ఆవిధంగా అయిపోతున్నాం. అటువంటి సమర్ధ సమారోహం జరుపుకోండి. తయారే కదా? లేక ఇంకా ఆలోచిస్తున్నారా చేయాలి, చేయాలి అని అనటం కాదు కానీ బాబా యొక్క సర్వ కోరికలు పూర్తి చేసేటటువంటి ఆది ఉదాహరణలం మేము అని నిశ్చయబుద్ధి విజయీరత్నాలుగా అయ్యి విజయం యొక్క సమారోహం (గొప్పఉత్సవం) జరుపుకోండి. అర్థమయ్యిందా? ఎందుకు పిలిచానో స్పష్టమయింది కదా? వీరందరికీ కిరీటం పెట్టాలి. వీరితో బాధ్యత యొక్క పట్టాభిషేకం జరిపించాలి. అందుకోసమే వచ్చారు కదా? మాట్లాడటం లేదు. వృద్ధులుగా అయిపోయారా? బ్రహ్మాబాబాలో ఏమి చూసారు? ఇప్పుడిప్పుడే వృద్ధులుగా ఉండేవారు. మరలా ఇప్పుడిప్పుడే యువకులుగా అయ్యేవారు. చూసారు కదా? ఆవిధంగా తండ్రిని అనుసరించండి. అలాగే అనటంలో చిన్న పిల్లలుగా అవ్వండి. సేవలో వృద్ధులుగా అవ్వండి. చిన్న పిల్లల యొక్క కాంతి చూసారు కదా? ఎంత మజాగా అలాగే అలాగే అంటున్నారు. విశేష ఆహ్వానంపై విశేష ఆత్మలు వచ్చారు. ఇప్పుడు విశేష సేవ యొక్క బాధ్యత తీసుకునే సమారోహం జరుపుకోవాలి. మధ్యమధ్యలో కిరీటం తీసేస్తున్నారా? కిరీటం రాకుండా ఉండే విధంగా బిగువు చేసుకోండి. మంచిది. ఆ సమారోహం యొక్క ఫలితం ఏమిటి అనేది మరలా వినిపిస్తాను.

సదా సర్వాత్మలకి నిమిత్తమైన వారికి ఉత్సాహ ఉల్లాసం ఇచ్చేవారికి, సదా ప్రతీ పురుషార్థం యొక్క అడుగు ద్వారా ఇతరులని తీవ్రపురుషార్థిగా తయారుచేసేవారికి, వ్యర్థాన్ని సెకండులో వదిలేసేవారికి, బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, సేవ యొక్క ఆదిరత్నాలకు, భాగ్యవాన్ ఆత్మలకు బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter